ఏది నీకు సందేహాన్ని కలిగిస్తుందో, దానిని వదిలిపెట్టి, ఏది నీకు సందేహాన్ని కలిగించదో, దానిని ఆచరించు

అబూ ముహమ్మద్ అల్-హసన్ ఇబ్నె అలీ ఇబ్నె అబూ తాలిబ్ - రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మనుమడు మరియు ఆయనకు ఇష్టమైనవాడు - నుండి ఉల్లేఖన: నేను దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఇది కంఠస్థం చేసుకున్నాను: "ఏది నీకు సందేహాన్ని కలిగిస్తుందో, దానిని వదిలిపెట్టి, ఏది నీకు సందేహాన్ని కలిగించదో, దానిని
ఆచరించు."
[ప్రామాణికమైన హదీథు] [అత్తిర్మిదీ మరియు అన్నసాయీ నమోదు చేసినారు:]

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు: మాటలలో లేదా పనులలో, ఏది నిషిద్ధమైనదా కాదా, హరామా (నిషేధించబడినదా) లేదా హలాలా (ధర్మసమ్మతమైనదా) అని నీకు సందేహం కలిగించే వాటిని విడిచిపెట్టి, ఏది ఉత్తమమైనదని మరియు ధర్మసమ్మతమైనదని నీవు నిశ్చయించుకున్నావో, దానిని ఆచరించు.

http://sunnah.global/hadeeth/te/show/66519